# క్రీస్తును సేవించే వారిని మన గృహాల లోనికి ఆహ్వానించాలి

## తమ గృహాలలో ఇతరులకు సేవచేయాలని పిల్లలకు బోధించాలి

పిల్లల వయసులు మరియు అవసరాలకు తగిన ఏ కార్యక్రమాన్నైనా క్రింది వాటి నుండి ఎన్నుకొండి.

**ప్రార్థన :** ప్రభువా, నిన్ను తమ గృహాలలో సేవించడానికి దయచేసి పిల్లలకు సహాయంచేయి.

ఒక ప్రవక్త కొరకు గదిని సిద్ధం చేసిన విధవరాలు కథను బోధించడానికి సిద్ధపడండి. 2 రాజులు 4:8–37 చదివి, ప్రయాణిస్తూ, మార్గంలో దర్శించే వారికి ఆతిథ్యమిచ్చిన ఒక మహిళను దేవుడే విధంగా ఆశీర్వదించాడో బోధించడానికి సిద్ధపడండి.



క్రింది ప్రశ్నకు జవాబులు కనుక్కోండి, ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.

- ఎలీషా ప్రవక్త కొరకు ఆ స్త్రీ ఏంచేసింది? (10వ వచనం చూడండి)
- ఎలీషా ఆ స్త్రీ కొరకు ఏం చేశాడు? (16వ వచనం చూడండి)
- బిడ్డకేం జరిగింది? (20వ వచనం చూడండి)
- సహాయం కొరకు ఆ స్త్రీ ఎవరి దగ్గరికి వెళ్ళింది? (27వ వచనం చూడండి)
- ఆ బిడ్డకు సహాయం చేయకముందు ఎలీషా ఏం చేశాడు? (33వ వచనం చూడండి)
- ఎలీషా ఆ బిడ్డ కొరకు ఏం చేశాడు? (35వ వచనం)

ప్రవక్త కొరకు గది సిద్ధపర్చడం గూర్చిన కథను ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయి లేదా ఉపాధ్యాయుడు చెప్పాలి లేదా చదివి వినిపించాలి. 2 రాజులు 4:8–37లోని కథను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధనను నడిపించే ముఖ్య నాయకున్ని సంప్రదించి, పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- చిన్న పిల్లలు సిద్ధపడేటప్పుడు పెద్ద పిల్లలు సహాయపడాలి.
- కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు. పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

ఎలీషా, స్త్రీ, ఆమె భర్త, మరియు కథకుడు

- కథకుడు కథను సమీక్షించి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం అభినయించాలో జ్ఞాపకం చేయాలి.
- ఎలీషా చేతిలో ఒక కర్ర ఉంటుంది.

**చిన్న పిల్లలు** "అబ్బాయి" మరియు పనివారి పాత్రలు ధరించాలి.

**కథకుడు :** 2 రాజులు 4:8–16 నుండి కథలోని మొదటి భాగం చెప్పి "షూనేమియురాలు తన భర్తతో ఏం చెప్తుందో వినండి" అనాలి.

**స్త్రీ :** ఏమండీ మనలను తరచుగా దర్శించే ప్రవక్త కొరకు ఏదైనా చేయాలనుకుంటున్నాను అతడు వచ్చినప్పుడు ఉండడానికి ఒక గదికడితే బాగుంటుందనుకుంట.

**భర్త :** నీ ఆలోచన బాగుంది మేడ మీద అతనికి ఒక గది కడదాం!

**ఎలీషా :** తలుపు తడుతూ, మిమ్మల్ని దర్శించడానికి వచ్చాం

**స్త్రీ :** రండి, రండి ప్రవక్త గారూ మీ కొరకు ఒక గది నిర్మించాం చూడండి.

**ఎలీషా :** చాలా వందనాలు. మీరిస్తున్న ఆతిథ్యానికి ప్రతిగా మిమ్మల్ని ఆశీర్వదించమని దేవున్ని కోరుతాను. మీకు బిడ్డలు లేరని నాకు తెలుసు. వచ్చే సంవత్సరం ఈరోజుల్లో మీచేతుల్లో ఒక కుమారుడుంటాడు.

**కథకుడు :** కథలోని రెండవ భాగం 2 రాజులు 4:17–25 నుండి చెప్పి "ఆ అబ్బాయి తన తండ్రితో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**అబ్బాయి :** నాన్నా! నేను నీతో పాటు పొలానికి వస్తాను.

**భర్త :** మంచిది నాన్నా వచ్చి నాకు సహాయం చేయి.

తండ్రీ కొడుకులిద్దరూ పని వాళ్ల పని చేస్తున్న దగ్గరికి వెళ్లారు.

**పనివాళ్ళు :** నమస్కారం అయ్యా! దేవుడు నిన్ను నీ కుమారుణ్ణి ఆశీర్వదించును గాక!

**అబ్బాయి :** (తలపట్టుకొని) నాన్నా తలనొప్పి ! అబ్బా, తల పగిలిపోతుంది.

**భర్త :** ఒక పనివానితో, బాబును వాళ్ళమ్మ దగ్గరికి తీసుకొని వెళ్ళు.

**స్త్రీ :** అబ్బాయిని ఒడిలో పడుకోబెట్టుకుంటుంది. అతడు మరణించిన తర్వాత పని వానితో "వెళ్ళి నా కొరకు గాడిదను తీసుకొని రా!"

**కథకుడు :** 2రాజులు 4:26–37 నుండి కథలోని మూడవ భాగం చెప్పి"ప్రవక్తయైన ఎలీషా తన సేవకుడైన గేహాజీతో ఏమో అంటున్నాడువినండి" అనాలి.

**ఎలీషా :** ఆ షూనేమీయురాలైన స్త్రీ వస్తోంది! ఏమో జరిగి ఉండాలి.

**స్త్రీ :** కన్నీళ్ళు తుడుచుకుంటూ ఎలీషా వద్దకు వెళ్ళి "నా కుమారుడు చనిపోయాడు. దయచేసి సహాయం చేయండి."

**ఎలీషా :** మనమక్కడికి వెళ్దాం (ఆ స్త్రీతో ఆమె ఇంటికి వెళ్ళి అబ్బాయి పడి ఉన్న చోట మోకరించి ప్రార్థించి ఆ అబ్బాయి మీద పడుకున్నట్టు నటించాలి.

**అబ్బాయి :** చాలా సార్లు తుమ్మిలేచి కూర్చుంటాడు.

**ఎలీషా :** ఇదిగో అమ్మా! నీకుమారుడు.

**కథకుడు :** నాటిక ప్రదర్శన అయిపోయిన తర్వాత సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒక వేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే వారు పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ పెద్ద వారిని అడగవచ్చు.

పిల్లలందరూ ఈ కథనుండి ఒక వస్తువు లేదా ఒక వ్యక్తి పటాన్ని గీయాలి.

- మేడ మీద ఒకగది, దానిలో ఒక బల్ల, ఒక కుర్చీ, ఒక దీపం, ఒక మంచం, తల పట్టుకునే అబ్బాయి, గాడిద లేదా ఎలీషా చేతి కర్ర వీటిలో దేనినైనా వారు గీయవచ్చు.
- టీచర్ అయితే గది–గదిలో మంచం, బల్ల, కుర్చీ, దీపం గీయాలి. పెద్ద పిల్లలు అది చుస్తూ తాము కూడా గీయాలి.
- చిన్న పిల్లలు పటాలు గీయడానికి పెద్ద పిల్లలు సహాయం చేయాలి.
- పిల్లలు తాము గీసిన పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, అతిథులకు ఆతిథ్యమివ్వటంమరి ముఖ్యంగా దేవుని సేవకులకు ఆతిథ్యమివ్వడం ఎలాగో ఇది వివరిస్తుందని చెప్పాలి.

మన గృహాలను దేవుని సేవ కొరకు ఉపయోగించగల ఇతర విధానాలను పిల్లలు చెప్పాలి:"దేవున్ని ఆరాధించడానికి ప్రజలు సాధారణంగా ఏయే ప్రదేశాలకు వెళ్తారో చెప్పమని పిల్లలనడగాలి.

**కవిత :** కీర్తన 24:7–10 నుండి ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున నలుగురు పిల్లలు నాలుగు వచనాలను చెప్పాలి.

పెద్ద పిల్లలు దేవున్ని మన గృహాలలో కుటుంబాలుగా ఆరాధించడం గూర్చి లేదా దేవున్ని ఆరాధించడానికి అందరూ కూడు కోవడం కొరకు మన గృహాన్ని ఇవ్వడం గూర్చి ఒక కవిత లేదా పాట వ్రాయాలి.

చిన్న పిల్లలు ఎఫెసి 2:19 పెద్ద పిల్లలు ఎఫెసి 2:19–20 కంఠస్థం చేయాలి.

**ప్రార్థన :** దేవా ఈ సృష్టి యావత్తు నీకు చెందింది. మా గృహాలు కూడా నీవే, మా గృహాలలో కూడుకొని మేం చేస్తున్న స్తుతి ఆరాధనను స్వీకరిస్తున్నందుకు వందనాలు. మా గృహాలు ఆతిథ్యమివ్వడం అనే కానుకను నీకు సమర్పించడానికి సహాయం చేయి. ఆమేన్!

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net